ENC-5-TA

# నేటి క్రైస్తవులకు దేవుడిచ్చు ప్రోత్సాహము - కార్యక్రమం 5.

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మీరు పడుతున్న కష్టాలను బట్టి దేవుని ప్రోత్సాహం మీకిప్పుడు అవసరమనుకుంటున్నారా? ఈ లోకపు భారాన్నంతటిని తమ భుజములపై మోస్తున్నట్లు భావిస్తూ కొందరు ప్రస్తుత కాలంలో ఈ లోకంలో జీవిస్తున్నారు. అనేక సమస్యల మధ్య చిక్కుకుని దుఃఖంలో, అయోమయంలో పడినట్లున్నారు. వారికి ఎప్పుడూ చింతయే. కొన్నిసార్లు జీవితం వారిని కృంగదీస్తున్నది. తత్ఫలితంగా, తమ భావాలను నియంత్రించుకోలేక ఎప్పుడో గానీ సంతోషాన్ని అనుభవించలేకున్నారు. మీరిప్పుడు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నారా? మరి కొందరికి అనేక సందేహాలు. దేవుడు నీవు చేసిన పాపాల్ని క్షమించడానికి నీకు కచ్చితంగా ఎలా తెలుస్తుంది? లేదా మీరు ప్రతిక్షణం క్రైస్తవ సంతోషాన్ని సమాధానాన్ని అనుభవిస్తూ, విజయంలో జీవించడమెలాగని ఆలోచిస్తూ ఉన్నారేమో.

నేటి మన జాన్ ఆంకర్ బర్గ్ ప్రోగ్రాంలో, "దేవుడేందుకు తన బిడ్డలను క్రమశిక్షణలో ఉంచుతాడు? క్రమ శిక్షణకు మరియు శిక్షకూ మధ్య వ్యత్యాసమేమిటి? దేవుడు నిన్ను క్రమశిక్షణలో పెడుతున్నప్పుడు నువ్వెందుకు కృంగిపోకూడదు?" అనే ప్రశ్నలకు ఐ కార్యక్రమంలో జవాబులియ్యబోతున్నాము. మాతో కోలుకోమని ఆహ్వానిస్తున్నాము.

++++

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** స్వాగతం. నేటి మన ప్రసంగాంశం అద్భుతమైనది. ఎవుని యొక్క క్రమశిక్షణ ఎందుకిలా జరుగుతుంది? ఆ సమయంలో కృంగిపోకుండా ఎలా ఉండటం? రోమా 8:28. క్రైస్తవులందరికీ పరిచయమైన వచనమే. “దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము”. క్రైస్తవులకు ఉద్యోగం ఉండినప్పుడు, కష్టసమయాలలో విషాద పరిస్థితులలో క్రైస్తవులు, సాధారణముగా ఈ వచనాన్ని వల్లిస్తూ ఉంటారు. ఆ మాట చెబుతూ, "ఔను, నాకు మేలు కలగడానికి దేవుడు ఇలాంటియూ సమస్యలను అనుమతించాడని" మనం బాహాటంగా ఒప్పుకుంటున్నామన్న మాట.

దీనిని ఈ రోజు కొంచం లోతుగా పరిశీలించి మనల్ని గురించి దేవుడేమంటున్నాడో చూదాం. మొదటిగా అపొస్తలుడు పౌలు రెండవ కొరింథీ ఒకటవ అధ్యాయంలో తాను ఎదుర్కొంటున్న సమస్యల్ని గురించి చెప్పాడు. "సహోదరులారా, ఆసియలో మాకు తటస్థించిన శ్రమనుగూర్చి మీకు తెలియకుండుట మాకిష్టములేదు; అదేదనగా మేము బ్రదుకుదుమను నమ్మకములేక యుండునట్లుగా, మా శక్తికి మించిన అత్యధిక భారమువలన క్రుంగిపోతిమి" (2 కొరింథీ 1:8).

ఇక్కడ కొంచం ఆగి క్రైస్తవులకు కష్టాలు వస్తాయని చెబుతున్నాను. ఈనాడు సంఘాలలో కొందరు బోధకులు తప్పుగా బోధిస్తున్నారు. ఎలాంటి క్లిష్ట పరిస్థితులలో ఉన్నా, దేవుడు నీ సమస్యలన్నిటినీ తీర్చి వేస్తాడంటున్నారు. నీకేదైనా జబ్బువస్తే తప్పక బాగుపడతావు, నీవు ఆర్థికంగా పేదవాడుగా ఉంటే, చెల్లించాల్సిన బిల్లులకంటే ఆదాయం ఎక్కువవుతుంది, వివాహ జీవితంలో సమస్యలు తప్పక చక్కబడతాయని ఈ బోధకులు చెబుతుంటారు. ఐతే పౌలుకు ఇలాంటి అనుభవం కలుగలేదు. ఆసియాలో తనకు అనేక సమస్యలు వచ్చాయని రాసాడు.  అతడు అధికంగా ప్రార్థించినాకూడా, ఈ సమస్యల్ని తొలగించమని వేడుకున్నాకూడా అపొస్తలుడైన పౌలు శ్రమలను అనుభవించాల్సి వచ్చింది. లేదు మొదటి థెస్సలొనీక 5:15 లో యెడతెగక ప్రార్థించమని. ఎఫెస్సీ 6:18లో ప్రతి సమయమందునూ ప్రార్థించమని పౌలె చెప్పాడు. కష్టాల్ని తొలగించమని ప్రార్థించిన దేవుడు తొలగించకపోయే అవకాశమున్నదని పౌలు జీవితాన్ని బట్టి గ్రహించాలి. ఐతే కష్టాల్లో తప్పక తన శక్తిని సమాధానాన్ని ఇస్తానని దేవుడు మనకు వాగ్దానం చేస్తున్నాడు.

"మా శక్తికి మించిన అధిక భారం వలన కృంగిపోతిమని" అపొస్తలుడు పౌలు రాశాడు. అనగా వ్యతిరేక పరిస్థితులు అతడి శక్తిని పూర్తిగా హరించి వేశాయి. తన సొంత సామర్ధ్యంతో ఆ కష్టాలను భరించే శక్తి అతడిలో లేదు. బ్రతుకుదుమను నమ్మకము లేని పరిస్థితి వచ్చింది. (2 కొరింథీ 1:8).  వేరుగా చెబితే, బ్రతికి బైటపడతాననుకోలేదు. అత్యధిక భారంలో, వ్యతిరేక పరిస్థితిలో కృంగిపోయి, తానింకా తప్పకుండా చెనిపోతానని తలంచాడు. నీవిలా గున్నావా?

".... మరణమగుదుమను నిశ్చయము మామట్టుకు మాకు కలిగియుండెను". (2కొరింథీ 1:9). మరణము థన్ మీదికి ఇప్పుడు తప్పకుండా వస్తుందనుకుంటున్నాడు. మీరు కూడా ఇప్పుడు అదే విధంగా తలుస్తున్నారా? అంతగా కృంగిపోయారా? శరీరంలోని శక్తి, మనోబలం క్షీణించిందా? జీవితమంటేనే మీకు విరక్తిపుడుతున్నదా? తనకిలాంటి అనుభవమే కలిగిందని పౌలు చెప్పాడు.

తర్వాత ఏమన్నాడో చూడండి. ఎందుకిలాంటి సమస్యలు కలిగాయో తెలుపుతున్నాడు. ".... దేవునియందేగాని, మాయందే మేము నమ్మిక యుంచకుండునట్లు" (2 కొరింథీ 1:9). అపొస్తలుడైన పౌలు

ఎదుర్కున్న ఈ భయంకరమైన పరిస్థితులు, తన సొంత వనరులు, తన శక్తీ, బలాలు మొత్తంగా తరిగిపోయి, తానింకా బ్రతుకుతాననే నమ్మకం లేనట్లుగా కృంగిపోయిన స్థితిలో పూర్తిగా దేవునిపైన ఆధారపడదలచాడు. తన స్వశక్తితో, సొంత బలంతో ఈ పరిస్థితిని చక్కదిద్దలేనని గుర్తించడానికే అపొస్తలుడైన పౌలుకు ఇప్పుడు జీవితంలో ఇలాంటి క్లిష్ట పరిస్థితులు వచ్చాయి. మనం కూడా అన్నిరకాల పరిస్థితులలోను ప్రభువును విశ్వసించాలి. ఈ పాఠాన్ని మీరిప్పుడు నేర్చుకుంటున్నారా? చుము.

ఈ అంశాన్ని గురించే బోధిస్తూ హెబ్రీ 12:5-11 చెబుతున్నది. "నా కుమారుడా, ప్రభువు చేయు శిక్షను తృణీకరించకుము ఆయన నిన్ను గద్దించినప్పుడు విసుకకుము. ప్రభువు తాను ప్రేమించువానిని శిక్షించి తాను స్వీకరించు ప్రతి కుమారుని దండించును అని కుమారులతో సంభాషించినట్లు మీతో సంభాంషించు ఆయన హెచ్చరికను మరచితిరి.శిక్షాఫలము పొందుటకై మీరు సహించుచున్నారు; దేవుడు కుమారులనుగా మిమ్మును చూచుచున్నాడు. తండ్రి శిక్షింపని కుమారుడెవడు? కుమాళ్లయినవారందరు శిక్షలో పాలుపొందుచున్నారు, మీరు పొందనియెడల దుర్బీజులేగాని కుమారులు కారు. మరియు శరీర సంబంధులైన తండ్రులు మనకు శిక్షకులై యుండిరి. వారి యందు భయభక్తులు కలిగి యుంటిమి; అట్లయితే ఆత్మలకు తండ్రియైన వానికి మరి యెక్కువగా లోబడి బ్రదుక వలెనుగదా? వారు కొన్నిదినములమట్టుకు తమ కిష్టము వచ్చినట్టు మనలను శిక్షించిరిగాని మనము తన పరిశుద్ధతలో పాలుపొందవలెనని మన మేలుకొరకే ఆయన శిక్షించు చున్నాడు. మరియు ప్రస్తుతమందు సమస్తశిక్షయు దుఃఖకరముగా కనబడునేగాని సంతోషకరముగా కన బడదు. అయినను దానియందు అభ్యాసము కలిగినవారికి అది నీతియను సమాధానకరమైన ఫలమిచ్చును."

ఇక్కడ రెండు సంగతులున్నాయి. మొదటిది, నిజమైన క్రైస్తవులందరూ, దేవుని నమ్మిన కుమారులు, కుమార్తెలందరు, దేవుని ప్రేమనిండిన క్రమశిక్షణను అనుభవిస్తారు. దీన్ని ఒక్క క్షణం ఆలోచించండి, నీవొక తల్లివి లేక తండ్రివైతే, నీకు బిడ్డలున్నట్లైతే వంటగదిలో మండుచున్న పొయ్యిమీదికి నీ కుమారుడు తన చేయి చంపడం చూస్తే, లేదా పడిపోయే అవకాశమున్న మెట్ల వద్దకు బిడ్డ వెళ్తుంటే, నువ్వు ఏంచేస్తావు? వారిపైని ప్రేమనుబట్టి గద్దించి క్రమశిక్షణలో పెడతావు. ఆలా ఎందుకు చెయ్యకూడదో వివరిస్తావు.

కొందరు పిల్లలు వెంటనే లోపబడతారు. వారు తల్లి దండ్రుల మాట వింటారు. కొందరు లోబడరు. తత్ఫలితంగా, మళ్ళీ క్రమశిక్షణ అమలు చేయాల్సి వస్తుంది. వాళ్లకి నేర్పించేందుకు ఒక దెబ్బకూడా వేయాల్సిరావచ్చు. మొదటి సారి శిక్ష తేలికగా ఉండవచ్చు. ఐతే, బిడ్డ అవిధేయతలోనే సాగుతుంటే, శిక్షను కొంచెమే పెంచాల్సి వస్తుంది. వారి చెడు ప్రవర్తనను మార్చాలనేదే నీ గమ్యం. వారి మేలుకొరకే అంతేకాక, నీవు బిడ్డల్ని ప్రేమగా క్రమశిక్షణలో పెట్టేందుకు ప్రయత్నించినా, కొన్ని సార్లు వారు మాటవినకుండా అవిధేయతలోనే

సాగిపోతున్నందున వారు కఠినంగా నేర్చుకోవాల్సి వస్తుంది. వాళ్ళు చేతుల్ని మంటలోపెట్టి చెయ్యికాల్చుకుంటారు మెట్ల చివరకు వెళ్లి, కిందపడి దెబ్బలు తగిలించుకుంటారు. దెబ్బలవల్ల నెప్పిపుట్టిన తర్వాత, తల్లిదండ్రలు తమ మంచికోసమే, క్రమశిక్షణలో పెట్టారనే సంగతిని గుర్తిస్తారు.

ఇప్పుడు రెండవ అంశాన్ని గమనిద్దాం. పిల్లల్ని శిక్షించడానికో లేక నిరాశపరచడానికో, తల్లిదండ్రులు, తమ బిడ్డల్ని క్రమశిక్షణలో నడిపించరు. లేదు దానికి వ్యతిరేకం తల్లిదండ్రలు పిల్లల్ని ప్రేమిస్తున్నందున వారిని క్రమశిక్షణలో పెడతారు. దేవుడు కూడా అంతే, మనమంటే ప్రేమ. మనం పాపులమని అంగీకరించి ఆయనే మన రక్షకుడని ఆయన్ను విశ్వసిస్తే, దేవుడదేం చేస్తాడు? తన బిడ్డలుగా మనల్ని అంగీకరించి, ఆవిధంగానే ప్రవర్తిస్తుంటాడు.

బైబిలు చెబుతున్నట్లుగా, "తన్ను ఎందరంగీకరించిరో వారికంద రికి, అనగా తన నామమునందు విశ్వాసముంచినవారికి, దేవుని పిల్లలగుటకు ఆయన అధికారము అనుగ్రహించెను". యోహాను 1:12.

యేసు చెప్పినది, ".... నాయొద్దకు వచ్చువానిని నేనెంతమాత్రమును బయటికి త్రోసివేయను. నా యిష్టమును నెరవేర్చు కొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగి వచ్చితిని". అనగా ఒక సారి మనము క్రీస్తు వచ్చిన తర్వాత తిరిగి త్రోసివేయబడ కూడదని దేవుని ఉద్దేశము.

"ఆయన నాకు అనుగ్రహించిన దాని యంతటిలో నేనే మియు పోగొట్టుకొనక, అంత్యదినమున దాని లేపుటయే నన్ను పంపినవాని చిత్తమైయున్నది. కుమారుని చూచి ఆయనయందు విశ్వాసముంచు ప్రతివాడును నిత్యజీవము పొందుటయే నా తండ్రి చిత్తము; అంత్యదినమున నేను వానిని లేపుదును". యోహాను 6: 38-41.

కనుక, దేవుడు కృపతో మనపై ప్రేమను చూపించాడు. నిత్యజీవమనే ఈవినిచ్చి ఆయన కుమారుడు క్రీస్తు మన పాపముల కొరకు పరిహారం చెల్లించినందున దేవుడు మన పాపాలన్నిటినీ క్షమించాడు. మనం విశ్వసించిన వెంటనే, దేవుడు మనకు రక్షణ నివ్వగా మనం ఆయనతో ప్రేమ సంబంధంలోనికి వస్తాం. ఆయన మన ప్రేమగలిగిన తండ్రి. మనం నిత్యం మేలుకరంగా జీవించేందుకు, ఆయనను విశ్వసించి ఆయనతో కలిసినడచి వెళ్ళాలి.

తర్వాత మూడవ అంశంలోకి వస్తాం. మనం దేవుని నడవడిక ననుసరించిలోబడితే, ఆయన తనను అనుసరించమని చెబుతాడు. మనం వాక్యాన్ని చెదివి, మనల్ని నడిపించేందుకు దైవాత్మకు అనుమతినిస్తే దేవునితో సంబంధంలో జీవించడానికి కావాల్సిన శక్తిని పరిశుద్ధాత్ముడు ఇస్తాడు.

మూడవదిగా, రోమా 8:29 లో "దేవుడెవరిని ముందు ఎరిగెనో, వారు తన కుమారునితో సారూప్యము గలవారవుటకు వారిని ముందుగా నిర్ణయించెనని" వ్రాయబడియున్నది. మనల్ని దేవుని స్వరూపంలో నిలుపుదలచాడు. దీని భావంఏమిటి? మనం క్రీస్తులా ఎలా ఉండగలం? ఈలోకంలో జీవించిన వారందరిలో యేసు ఎంతో స్వతంత్ర పురుషుడని పలువురు తలపోస్తున్నారు. సమస్త శక్తి, సమాస్త జ్ఞానం ఆయనలో ఉన్నందున యేసు ఎవరిపైనా ఆధారపడాల్సింది లేదు. ఔను ఆయన దేవుని కుమారుడైన దేవుడు. ఐతే, మనకు మాదిరిగా యేసు తండ్రిపైన ఆధారపడి ఈలోకంలో జీవించాడు.

ఉదాహరణకు యోహాను6:39 లో యేసు, "నా యిష్టమును నెరవేర్చు కొనుటకు నేను రాలేదు; నన్ను పంపిన వాని చిత్తము నెరవేర్చుటకే పరలోకమునుండి దిగి వచ్చితిని" అన్నాడు. మరియు "నేను చేయు బోధ నాది కాదు; నన్ను పంపినవానిదే" యోహాను 7:16.

కనుక యేసు ఈలోకంలో తన జీవితం, తన బోధ తన పనులలో తండ్రి పైననే ఆధారపడి జీవించాడు. యేసు చేసిన అద్భుతాలు, మానవాళి పాపాల కొరకు ఆయన సిలువపై మరణించడం. ఇదంతా తండ్రి చిత్తంలో భాగమే. కనుకనే మనం దేవుని స్వరూపంలోకి రావడమే ఆయన చిత్తమని ఇక్కడ దేవుని వాక్యము కచ్చితంగా బోధిస్తున్నది. యేసు క్రీస్తు వలెనే మనం కూడా సంపూర్ణంగా తండ్రిపై ఆధారపడి లోకంలో జీవించడం నేర్చుకోవాలి.

యేసు వలెనే, తండ్రి మనల్ని నడిపించడానికి, అవసరాలను తీర్చడానికి ఆయనకు అనుమతి నివ్వాలి. మన రక్షణ తండ్రియగు దేవుని వద్దనుండి రావాలి. మన్ గమ్యాల్ని తెలియ జేయడానికి, మనకు ఉద్యోగాలివ్వడానికి, జీవిత బాగాస్వముల కొరకు, అయన వైపుకు చూడాలి. అన్ని విషయాలలో మన తండ్రిపై ఆధారపడితే, పాపచేస్తే మన జీవితానికైన దేవుని చిత్తాన్ని నిర్లక్ష్యం చేస్తే బిడ్డలమైన మనల్ని ప్రేమతో క్రమశిక్షణలో పెడతానన్నాడు. మనం ఉండాల్సిన మార్గంలో మనల్ని నిలిపేందుకు మన మేలుకే ఆపని చేస్తాడు.

విరామం.

రచయిత బిల్ గిల్లియాం త్న్ పుస్తకం లైఫ్ టైం గారంటే లో రాసిన అంశం నాకు నచ్చింది. క్రైస్తవులం తిరిగ బడితే, ఆ జ్ఞానంతో దారి తొలగి వెళుతుంటే రోమా 8:28 లో చెప్పబడిన వన్నీ మన జీవితంలో జరిగేలా దేవుడు చస్తాడు. ఈ "సమస్తము" లేక క్లిష్ట పరిస్థితులు మన దృష్టిని మరల్చి దేవునిపైననే పూర్తిగా ఆధారపడేలా చేస్తాయి. దీన్ని తాను నేర్చుకోవాలని పౌలు ఒప్పుకున్నాడు. క్రీస్తు శిష్యులు కూడా దీన్ని నేర్చుకోవాలి అనేక యుగాలుగా క్రైస్తవులందరూ ఇలానే క్రమశిక్షణలో పెట్టబడరని హెబ్రీ 12 చెబుతుంది. హెబ్రీ 12:5,6 అనగా, మనమందరం దేవుని క్రమఃశిక్షణలోకి వస్తాం.

దీనిలో మన నిత్యా రక్షణకు ఆపాయంలేదు. లేదు ఇది దేవునితో మన సంబంధం. దేవుని కుమారునితో మనం కలుసుకోవడం.

అపొస్తలుడైన పేతురు జీవితంలోంచి కొన్ని అంశాల్ని తీసుకుందాం అతడు మంచి ఉదాహరణగా ఉన్నాడు. బైబిలులో పేతురు ప్రవర్తనను గమనిస్తే స్వశక్తిపై ఆధారపడిన ధైర్యశాలియని గుర్తిస్తాం. నీతిని గురించి సొంత అభిప్రాయాలు. ఎంత క్లిష్టపరిస్థితులలో నైనా తలవంచని వ్యక్తిలా కనిపిస్తాడు. ఇతరులోక పనిని చేయగలరనే నమ్మకం లేకపోతే, ధైర్యంగా తానే పనిని చేసి ముగించగలడు. ఎన్నడు పట్టువదలడు. ప్రతి పనిలో విజయం సాధిస్తాడు. ఓటమి కంటే మరణంమేలంటాడు. ఇది మీరేనా?

పేతురే దీనిని ప్రభువుకు చెబుతున్నాడు లూకా 22:33 లో "ప్రభువా! నీతోకూడ చెరలోనికిని మరణమునకును వెళ్లుటకు సిద్ధముగా ఉన్నానని" అన్నాడు. ఇప్పుడతడు తన స్వంత శక్తిపై పూర్తిగా ఆధారపడ్డాడు. తన సామర్ధ్యంపై నమ్మకమున్నది. మునుపు కూడా సదా సమస్యల్ని జయించాడు. ఇక్కడ సమస్య ఏమంటే, కూడని ఆధారాన్ని నమ్ముతున్నాడు. తన శక్తిని కాదు, దేవుని నమ్మాలి యేసు ఇచ్చిన జవాబు చాల ఆసక్తికరంగా ఉన్నది. "పేతురూ, నీవు నన్నెరుగనని ముమ్మారు చెప్పు వరకు, నేడు కోడికూయదని నీతో చెప్పుచున్నాననెను". లూకా 22:34.

ప్రభువా, అవసరమైతే నీతో చెరకు, మరణానికి వెళ్ళడానికి సిద్ధంగా ఉన్నానని పేతురు, యేసుతో ఊరకే చెప్పాడా? లేదు. యోహాను 18వ అధ్యాయంలో పేతురు నిజమే చెప్పాడని తెలుస్తున్నది. యోహాను సువార్తలో యూదా సైనికులతోటి యేసును బంధించేందుకు వస్తున్నాడు. "యూదా సైనికులను, ప్రధానయాజకులు పరిసయ్యులు పంపిన బంట్రౌతులను వెంటబెట్టుకొని, దివిటీలతోను దీపములతోను ఆయుధముల తోను అక్కడికివచ్చెను".ఆ సైనికులు దివిటీలతో ఆయుధాలతో వచ్చారు. (యోహాను 18:3).

యేసు కొరకు  సైనికులు  వచ్చారని కొందరు పండితులు చెబుతున్నారు. ఆరొందల సైనికులు ఆయుధాలతో రావడాన్ని ఊహించుకోండి. అప్పుడు పేతురు ఏం చేశాడు? “పేతురునొద్ద కత్తియుండినందున అతడు దానిని దూసి, ప్రధానయాజకుని దాసుని కొట్టి అతని కుడిచెవి తెగ నరికెను”. యోహాను 18:10. దాన్ని ఆలోచించండి. పేతురు తన కత్తి దూసి ఆరొందల సైనికుల నెదిరించేందుకు సిద్ధమయ్యాడు. ఒక్కడు ఆరొందల సైనికులను జయించే అవకాశమేలేదు.  పేతురు, యేసు కోసం మరణిస్తానని నిజంగానే చెప్పాడని ఇది తెలుపుతున్నది. యేసు ఏం చేశాడు? యేసు దాసుని చెవిని బాగు చేసి పేతురును కత్తి వరలో ఉంచమన్నాడు. తర్వాత సైనికులు యేసును పట్టుకుని తీసుకుని వెళ్లిపోయారు. "పేతురు దూరముగా వారి వెనుక వచ్చుచుండెనని" బైబిలు వచనం చెబుతున్నది. (లూకా 22:55) అతడు అయోమయంలో ఏం జరగబోతున్నదో అని ఆందోళన పడుతున్నాడు

ఆ తర్వాత పేతురు, కొందరు మాన్తా వేసి చలికాచుకొంటుండగా వారి మధ్య కూర్చుని చలికాచుకుంటున్నాడు. అప్పుడొక చిన్నది అతడిని చూచి “వీడును యేసుతో కూడా ఉండెనని చెప్పింది”.

దానికి పేతురేమన్నాడు? ఒప్పుకోలేదు. "అమ్మాయీ, నేనతని నెరుగనని". 

గంట తర్వాత, "వీడును అతనితో కూడ ఉండెను, వీడు గలిలయుడని దృఢముగా చెప్పెను".

పేతురు అతనితో నీవు చెప్పినది నాకు తెలియదన్నాడు. అతడు పిరికివాడని అవమానకరంగా నిరూపించబడింది. గమనించండి వారివురు అతడిని ఓడించగలిగారు. అతడు క్రీస్తు నెరుగననగానే, కోడి కూయడం ప్రారంభించింది, పేతురు యేసు చెప్పిన మాటను జ్ఞాపకం చేసుకున్నాడు. 'నీతో మరణానికి వెళ్లేందుకైనా తాను సిద్ధమని చెప్పిన మాటను గుర్తుచేసుకుని ఏడ్చాడు'.

ఇక్కడ ఏం జరిగింది? "సీమోనూ, సీమోనూ, ఇదిగో సాతాను మిమ్మును పట్టి గోధుమలవలె జల్లించుటకు మిమ్మును కోరుకొనెను గాని" మిమ్మును అనగా బహువచనం. మిగిలిన శిష్యులందరూ దీనిలో ఉన్నారు. "నీ నమ్మిక తప్పిపోకుండునట్లు (ఈ మాట కేవలం పేతురుకే) నేను నీకొరకు వేడుకొంటిని; నీ మనసు తిరిగిన తరువాత నీ సహోదరులను స్థిరపరచుమని చెప్పెను". (లూకా 22:31). ఇక్కడ సాతాను పేతురును శోధించడానికి దేవుని అనుమతిని కోరాడు. రాత్రింబగళ్లు సహోదరులపై అపవాది దేవుని ఎదుట నేరం మోపుతుంటాడు.

యోబు 1:9 లో సాతాను, నీతిమహతుడైన యోబును దేవుని ఎదుట నిందించాడు. ప్రధాన యాజకుడు యెహోషువాను సాతాను దేవుని ఎదుట జెకర్యా గ్రంధంలో నిందించాడు. ఈపరిస్థితులన్నిటినీ దేవుడే నియంత్రిస్తున్నాడని గమనించగలరు. మనల్ని శోదించాలంటే సాతాను దేవుని అనుమతిని పొందాలి. యేసును అనుసరించి పరిచర్య చేసేందుకు పేతురు తన స్వశక్తిపై, సామర్థ్యంపై ఆధారపడుతున్నాడని దేవునికి తెలుసు. దేవుడు అతడి ధైర్యాన్ని తొలగించి, అపాయకరమైన స్థితిలో అతణ్ణి ఉంచగా ధైర్యశాలి పేతురు పిరికివానిలా ప్రవర్తించాడు. ఎలాంటి క్లిష్ట పరిస్థితినైనా జయించే శక్తి సామర్థ్యాలు తనకున్నాయని పేతురు నమ్ముతుండేవాడు నీవూ లగే ఉన్నావా?

దేవునికి లోబడతానని ప్రమాణం చేసి ఆతర్వాత స్వశక్తితో పని ముగించవచ్చనుకున్నాడు.దేవుని సంతోషపెట్టే తెలివితేటలు తనకున్నాయనుకున్నాడు. జీవితంలో ఎలాటి పరీక్షలు వచ్చినా ఎదుర్కొని జయించే సామర్థ్యం తనకుమెండుగా ఉన్నదని తలపోశాడు. ఇలాంటి ఆలోచనలు ఏళ్లతరబడి పేతురు మనసులో పాతుకుని పోయాయి. ఇప్పుడు అదంతా పనికిరానిదై పోయింది. యేసు తనకు తెలియదని ముమ్మారు బొంకిన తర్వాత

కూడి కూసింది, యేసు చెప్పిన మాటను అతడు గుర్తుచేసుకున్నాడు. సత్యాన్ని గ్రహించి పేతురు దుఃఖంభరించలేక ఏడ్చాడు.

తర్వాత, పేతురు తాను బొంకినందుకు తగిన విధంగా సంతాపపడినాడు. దేవుడు అతడిని అద్భుతంగా క్షమించి పిరికితనాన్ని తొలగించి మరల ధైర్యాన్ని దయచేశాడు. ఐతే, "నువ్వు నా శక్తిని మాత్రమే పూర్తిగా విశ్వసించాలి. నీ ధర్యం ఇకపై నీ సొంతం కాదు, పరిశుద్ధాత్మ నీలో క్రియా జరిగిస్తుంటాడు. నీ ధర్యం మృదువుగా ఉంటుంది. స్వార్థంతోటి నిండి ఉండదు. ప్రజలు నీలో క్రీస్తును చూస్తారు. నీవు నా నామానికి ఘనతను తీసుకు వస్తావు".

మిమ్మల్నొక సంగతి అడగనా? మీ జీవితంలోని వనరులన్నీ ఖర్చయిపోయాయా? ఇప్పుడు పూర్తిగా దేవునిపై ఆధారపడి ఆయన నీ అవసరాల్ని తీరుస్తాడని నమ్ముతున్నావా? మనం ఆయన్ని నమ్మకపోతే, సొంత విధానంలో పనులు చేస్తే, పరలోకపు తండ్రి మనల్ని కర్మ శిక్షణలో పెట్టి మనకు ఆయా అవసరమని గుర్తించేలా చేస్తానంటున్నాడు. దీనికై పలు అంశాలను ఉపయోగించుకుంటాడు. మన మొండితనం, మన తిరుగుబాటుతనం, మనల్ని కృంగదీసేలా చేస్తాడు. మన జీవితంలో ఓకే భగాన్ని వేధించేందుకు సాతానుకు కొన్ని సార్లు అనుమతికూడా ఇస్తాడు. నియంత్రించేది సదా దేవుడే. మనకు సమస్యలను కలిగించినా ప్రేమతో క్రమశిక్షణలో పెడతాడు. వ్యక్తిగతంగా ఒక్కొక్కరితో వ్యవహరిస్తాడు.

దేవుని శిక్షణను మనం తేలికగా తీసుకోకూడదని హెబ్రీ పత్రిక చెబుతున్నది. దాన్ని నెట్టివేయకూడదు. ఓటమి నంగీకరించి, పట్టువదల కూడదు. దేవుడు తన ప్రియులనే క్రమశిక్షణలో పెడతాడు. మనమిప్పుడేం చెయ్యాలి? దేవునికి లోబడాలి, పాఠాలను నేర్చుకుని భక్తిగా జీవించాలి. అది మంచిది. ఈ విధంగా చేస్తే దేవుని క్రమశిక్షణలో తర్ఫీదు పొందిన వారి జీవితాల్లో నీతి గొప్పగా ఫలిస్తోందని వాక్యం చెబుతున్నది. (హెబ్రీ 12)

మీరిప్పుడు సమస్యల్లో ఉన్నట్లైతే, "ప్రభువా నీకు లొంగిపోతున్నాను, నీవు నాకేమని బోధిస్తున్నావు, అని ప్రభువు నడగండి. నీ జీవితంలో పాపమంటే దాన్ని ఒప్పుకో. దేవ్యుడు నిన్ను శిక్షించదలచాడు". ఆయనే నీకు నిజమైన ఆధారమని నీవు తెలుసుకోడానికి, నీ మేలు కొరకై నిన్ను క్రమ శిక్షణలో నడిపిస్తాడు.

వచ్చేవారం లేఖనం బోధిస్తున్న మరొక ముఖ్యాంశాన్ని గురించి చర్చించబోతున్నాము. మరణ భయం మరణాన్ని సమీపిస్తూ భయపడుతున్న ప్రజలకు దేవుడు ఎలా సహాయపడుతున్నాడు? క్రీస్తును విశ్వసించినవారు చనిపోగానే వారికి ఏంజరుగుతుందని దేవుడు వాగ్దానం చేశాడు? వచ్చేవారం తప్పక చూడండి.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రాముల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్ధించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org